విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 17.03.2017.

# ప్రాణాలు కాపాడడానికి మ్యాన్‌హోల్‌లో దిగిన పోలీస్ సిబ్బందిని అభినందించిన నగర పోలీస్ కమీషనర్

ది.15.03.2017న తేది భవానీపురం పోలీస్ స్టేషన్‌కు ఇద్దరు వ్యక్తులు మ్యాన్ హోల్‌లో పడి ప్రాణాలతో కొట్టుమిటాడుతున్నారని, వెంటనే రక్షించాలని సమాచారం అందడం జరిగింది. సమాచారం అందిన వెంటనే డ్యూటీలో ఉన్న ఎస్.ఐ. అబ్దుల్ సలామ్ తనతోపాటుగా కానిస్టేబుల్ 1526 యం.డి.మస్తాన్‌ను తీసుకుని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మ్యాన్‌హోల్ చుట్టూతా జనం గుమ్మిగూడి ఉన్నారు. ఎవ్వరూకూడా మ్యాన్‌హోల్‌లో ఉన్నవారిని బయటకు తియ్యడానికి భయపడ్డారు. అప్పటికే ఎవరో ఒక వ్యక్తి వారిని కాపాడదామని లోనికి వెళ్ళి, లోపల ఉపిరి అందక వెంటనే బయటకు వచ్చి సృహతప్పి పడిపోయాడు.

ఎస్.ఐ. అబ్దుల్ సలాం వెంటనే 108కి ఫోన్ చేసి, స్టేషన్‌లో ఉన్నటువంటి తాడును మరియు దగ్గరో ఉన్న క్రొత్తగా నిర్మించుచున్న అపార్ట్ మెంట్ దగ్గర నుండి నిచ్చెన తేప్పించి తాడును మ్యాన్‌హోల్‌లోపల ఉన్నటువంటి వారికి తాడును పంపి వారిని పైకి తీసుకు రావడానికి ప్రయత్నంచారు. కాని ఆవ్యక్తుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో వెంటనే కొనఊపిరితో ఉన్నవారిని ఎలాగైనా రక్షించానలే ఉద్దేశంతో, కానిస్టేబుల్ యం.డి.మస్తాన్‌కు తాడుకట్టి నిచ్చెన సహాయంతో 18 అడుగుల లోతులో ఉన్న మ్యాన్‌హోల్ లోకి ప్రాణాలకు ప్రమాదం ఉన్న తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుని మ్యాన్‌హోల్ లోనికి దిగి, పడిపోయిన మున్సిపల్ వర్కర్లను పైకి తీసుకువచ్చి వారిని వెంటనే 108లో హస్పటల్‌కు పంపించడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు వారు మరణించడం జరిగింది.

ఎంతో దైర్యసాహసాలతో, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మ్యాన్ హోల్‌లోకి వెళ్ళి వారిని బయటకు తీసుకువచ్చిన కానిస్టేబుల్ 1526 యం.డి.మస్తాన్ మరియు ఎస్.ఐ.అబ్దుల్ సలాం గార్లను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ గారు వారిని అభినందించి, నగదు రివార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ సి.పి. శ్రీ హరికుమార్ ఐ.పి.యస్. గారు, శ్రీ పాలరాజు ఐ.పి.యస్. గారు, శ్రీ జి.రామకృష్ణ ఎ.సి.పి, వెస్ట్ జోన్ మరియు కె.శ్రీనివాస్ ఇన్స్‌పెక్టర్ భవానిపురం పాల్గోన్నారు.

---xx---